కమాన్‌పూర్: జూలపల్లిలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

రామగిరి : కల్వచర్ల లో చాయ్ తాగుతూ ప్రచారం చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాలకూ సంక్షేమం

మంథని రూరల్: పోతారంలో ప్రచారం చేస్తున్న సుమలత శంకర్‌లాల్, అనంతరెడ్డి

● గులాబీ శ్రేణుల ఇంటింటా ప్రచారం

మంథని రూరల్,నవంబర్ 3: రాష్ట్రం ఏర్పడిన నాటి నుంచి బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజల సంక్షేమంతో పాటు అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతున్నదని బీఆర్ఎస్ ఎన్నికల ప్రచార కమిటీ చైర్మన్ సెగ్గం రాజేశ్ అన్నారు. మండలంలోని కాకర్లపల్లి, పోతారం, గుంజపడుగు, వెంకటాపూర్, మల్లెపల్లి, నాగారం, కన్నాల, పుట్టపాక, అక్కెపల్లి తదిరత గ్రామాల్లో జడ్పీటీసీ తగరం సుమలత శంకర్‌లాల్, పీఏసీఎస్ చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఆర్‌బీఎస్ మండల కన్వీనర్ ఆకుల కిరణ్, పార్టీ మండల అధ్యక్షుడు ఏగోళపు శంకర్ గౌడ్, ఏఎంసీ చైర్మన్ ఎక్కేటి అనంతరెడ్డి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కనవేన శ్రీనివాస్ యాదవ్ ఆధ్వర్వంలో శుక్రవారం ఎన్నికల ప్రచారం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లడారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో దూసుకు పోతున్నదన్నారు. ఓట్ల కోసం కాకుండా ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా పని చేస్తున్న బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని మరోసారి ఆదరించాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేసి ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు కనవేన పద్మ కొమురయ్య, కుంట రాజయ్య, ఎరుకల తిరుపతమ్మ, రొడ్డ మమత శ్రీనివాస్, రాజయ్య,ఎంపీటీసీ పెగడ శ్రీనివాస్, తొంబూరపు సుజాత తిరుపతి, మిరియాల ప్రసాద్‌రావు, మండల యూత్ అధ్యక్షుడు కొండ రవీందర్, బూడిద మహేందర్, వెంకటేష్, మధూకర్, ప్రశాంత్, సతీష్, సుమన్, ఆకుల రమేష్, కారెంగుల సురేష్, మల్లయ్య, సాయి, మల్లారం బాపు, సురేస్, మహేందర్‌లతో పాటు పలువురు ఉన్నారు.

పుట్ట మధును గెలిపించండి..

కమాన్ పూర్, నవంబర్ 3: కమాన్ పూర్ మండల కేంద్రంతో పాటు జూలపల్లిలో బీఆర్ఎస్ శ్రేణులు ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. బీఆర్ఎస్‌తోనే అన్ని వర్గాల ప్రజలకు మేలు జరుగుతుందని, మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధును గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఆయా గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

లోంకకేసారం, కల్వచర్లలో ..

రామగిరి, నవంబర్3 : కల్వచర్ల, లోంక కేసారంలో బీఆర్ఎస్ నాయకులు ప్రచారం చేశారు. ప్రచార కార్యక్రమంలో జడ్పీటీసీ శారద కుమార్, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శేంకేసి రవీందర్, మాజీ జడ్పీటీసీ గంట వెంకట రమణారెడ్డి, సర్పంచ్‌లు ప్రతిమ పీవీ రావు, ఎండీ మంజూర్ అహ్మద్, మాజీ సర్పంచ్ రేండ్ల అశోక్, నాయకులు దామెర శ్రీనివాస్, బొంకూరి పోశం, మెట్టు కిష్టయ్య పాల్గొన్నారు.

ఆశపడితే గోసపడుతం

ముత్తారం, నవంబర్ 3 : కాంగ్రెస్ నాయకులు చెప్పే మాయమాటలకు ఆశపడితే గోసపడుతామని బీఆర్ఎస్ నాయకులు అన్నారు. ముత్తారంలో వైస్ ఎంపీపీ సుదాడి రవీందర్ రావు, ఓడేడ్‌లో గ్రామశాఖ అధ్యక్షుడు నరెడ్ల రమేశ్ ఆధ్వర్యంలో ఇంటింటా ఎన్నికల ప్రచారం చేశారు. బీఆర్ఎస్ ప్రవేశపెట్టిన మ్యానిఫెస్టోను వివరించారు. మంథని బీఆర్ఎస్ అభ్యర్థి పుట్ట మధుకర్‌ను అధిక మెజార్టీతో కారు గుర్తుకు ఓటువేసి గెలిపించాలని వారు కోరారు. కార్యక్రమంలో యూత్ మండల అధ్యక్షుడు రాగుల సతీశ్, బీసీ సెల్ మండల అధ్యక్షుడు చల్ల సమ్మయ్య, మండల ఉపాధ్యాక్షుడు పూదరి మహేందర్, ఉప సర్పంచ్‌లు దేవునూరి సతీశ్, భాను కుమార్, ముత్తారం గ్రామశాఖ అధ్యక్షుడు అలువోజు రవీందర్, ఏఎంసీ డైరెక్టర్లు బేద సంపత్, ఇల్లందుల అశోక్, ఆర్‌బీఎస్ ఓడేడ్ గ్రామశాఖ అధ్యక్షుడు ఎర్రబెల్లి పాపారావు, పార్టీ సీనియర్ నాయకులు శేరు స్వామి, ఇందారపు లక్ష్మీ, ఇనుముల శ్రీనివాస్, కుమార్, పెద్ద సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

ముత్తారం: ఓడేడ్‌లో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

7న సీఎం సభకు కుటుంబంతో కలిసి రావాలి

మాట్లాడుతున్న ఎక్కటి అనంతరెడ్డి

● ఏఎంసీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి

మంథని, నవంబర్ 3: ఈ నెల 7న మంథనిలో నిర్వహించనున్న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద బహిరంగ సభకు నియోజకవర్గంలోని ప్రజలంతా కుటుంబ సమేతంగా తరలి వచ్చి విజయవంతం చేయాలని ఏఎంసీ చైర్మన్ ఎక్కటి అనంతరెడ్డి కోరారు. స్థానిక ప్రెస్ క్లబ్‌లో శుక్రవారం ఆయన మాట్లాడారు. అభివృద్ధి అంటే తెలియని మంథని ప్రాంతానికి, కేవలం నాలుగేళ్లలో అభివృద్ధిని పరిచయం చేసిన నాయకుడు పుట్ట మధుకర్ అని కొనియాడారు. సీఎం కేసీఆర్ పాలనలో ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని పేర్కొన్నారు. మంథని నియోజకవర్గం బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్‌కు మద్దతుగా ఈ నెల 7న సీఎం కేసీఆర్ ప్రజా ఆశీర్వాద సభ నిర్వహిస్తున్నారన్నారు. ఈ సభకు నియోజకవర్గంలోని నలుమూలల నుంచి ప్రజలు కుటుంబ సమేతంగా పెద్ద సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు భూంరెడ్డి, పర్శ బక్కయ్య, కొలిపాక సత్తయ్య,గట్టు శివ శంకర్, రాజమల్లు పాల్గొన్నారు.

మంథని : బీర్ఎస్‌లో చేరిన రామగిరి మండలం వెంకట్రావ్‌పల్లికి చెందిన యువకులు

నా కోసం 30 రోజులు శ్రమించండి..

మీ కోసం ఐదేళ్లు సేవ చేస్తా

పార్టీలో చేరిన కార్యకర్తలకు బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ పిలుపు

మంథని, నవంబర్ 3: నూతనంగా పార్టీలో చేరుతున్న ఆయా పార్టీల నాయకులు.. కార్యకర్తలు.. యువకులంతా నా కోసం, బీఆర్ఎస్ పార్టీ కోసం 30 రోజులు శ్రమించండి.. మీ కోసం నేను ఐదేళ్లు సేవ చేస్తానని బీఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధూకర్ సూచించారు. మహదేవపూర్ మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన దాదాపు 100 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహాముత్తారం మండల నర్సింగాపూర్ గ్రామానికి చెందిన యువకులు, రామగిరి మండలం వెంకట్రావ్‌పల్లికి చెందిన 100 మంది యువకులు, మహదేవపూర్ మండలం అన్నారం గ్రామానికి చెందిన 25 మంది కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, మహిళలు, మహదేవపూర్ మండలం కాళేశ్వరంకు చెందిన 100 యువకులు,కాటారం మండలం బయ్యారం గ్రామానికి చెందిన 30మంది కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు మంథనిలో వేర్వేరుగా బీఆర్ఎస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వీరందరికీ పుట్ట మధూకర్ పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఆనంతరం ఆయన మాట్లాడుతూ.. భవిష్యత్తు తరాల బాగు కోసం యువకులంతా శ్రమించాలన్నారు. సోషల్ మీడియాను వేదికగా చేసుకొని బీఆర్ఎస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు, తాను చేసిన అభివృద్ధి.. అందించిన సేవా కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని కోరారు. ప్రతి ఒక్కరూ గ్రామాల్లో విస్తృతంగా ప్రచారం చేస్తూ ప్రజలను చైతన్యవంతులను చేయాలన్నారు. కొత్త, పాత అనే తేడా లేకుండా బీఆర్ఎస్ పార్టీ గెలుపే లక్ష్యంగా సైనికుల్లా పని చేయాలని ఆయన కోరారు.

పుట్ట మధూకర్ సమక్షంలో బీఆర్ఎస్‌చేరుతున్న కాళేశ్వరం - మద్దులపల్లి యూత్ సభ్యులు

చేపల వేటకు వెళ్లి ఒకరి గల్లంతు

మంథని రూరల్, నవంబర్ 3: ఎక్లాస్‌పూర్ గ్రామానికి చెందిన జెట్టి కనక య్య(48) అనే వ్యక్తి చేపల వేటకు వెల్లి చెరువు లో పడి గల్లంతయ్యాడు. శుక్రవారం సాయంత్రం నెల్లిపల్లిలో కుమ్మరి కుంట చెరు వులో చేపల వేటకు వెల్లిన కనుక య్య చెరువు లో పడి గల్లంతయినట్లు ఎస్ఐ కిరణ్ కుమార్ తెలిపారు. కనకయ్య ఆచూకీ కోసం పోలీసులు చెరువులో గజ ఈతగాళ్ల గాలింపు చర్యలు చేపట్టారు.

పెంచికల్ పేట్‌లో వ్యవసాయ విద్యార్థుల పర్యటన

పెంచికల్ పేట్‌లో అవగాహన కల్పిస్తున్న ఏవో ప్రమోద్

కమాన్‌పూర్, నవంబర్ 3: పెంచికల్ పేట్ లో శాస్త్రవేత్త పిల్లి కిరణ్ ఆధ్వర్యంలో, పంచాయతీ కార్యాలయం వద్ద సర్పంచ్ కొండ వెంకటేశ్ అధ్యక్షతన మల్లారెడ్డి యూనివర్సిటీ స్కూల్ ఆఫ్ అగ్రికల్చరల్ సైన్సెస్ కళాశాలకు చెందిన 8 మంది వ్యవసాయ విద్యార్థులకు గ్రామీణ కృషి అనుభవ కార్యక్రమం ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆదర్శ రైతులకు విద్యార్థులను కేటాయించారు.రాబోయే కాలంలో వేయబోయే పంటలపైఅవగాహన కల్పించారు. పలు అంశాలను రైతులు, విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో కమాన్‌పూర్ మండల వ్యవసాయ అధికారి ప్రమోద్, ఉప సర్పంచ్ లింగాల కుమార్, రైతులు ఉన్నారు.